# హైటెక్‌సిటీ స్టేషన్‌లో సస్టెయినబుల్ రైడ్స్ ప్రారంభం



మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న కేవీబీ రెడ్డి, సిద్ధార్థ్ రవి, జిగ్నేష్ పి.బెల్లానీ

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 2 (ఆంధ్రజ్యోతి): మెట్రోరైల్, స్విదా మొబిలిటీ ఆధ్వర్యంలో హైటెక్‌సిటీ మెట్రో స్టేషన్‌లో సోమవారం సస్టెయినబుల్ రైడ్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ నగరంలోని మెట్రో రైలు కారిడార్లలో ఏర్పాటు చేసిన ఫీడర్ సర్వీసుల ద్వారా ఇప్పటివరకు 50 లక్షల మంది ప్రయాణించినట్లు చెప్పారు. 15 స్టేషన్ల నుంచి 64 రూట్లలో స్విదా సంస్థ ఫీడర్ సర్వీసులను నడుపుతోందన్నారు. మెట్రో మార్గాల్లో షటిల్ సర్వీసులను నడిపించడం ద్వారా కర్బన ఉద్గారాలను తగ్గించే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం మెట్రో షటిల్ సర్వీసులో ప్రయాణం చేసేందుకు టీఎల్ఈజీ యాప్‌తో కలిసి వాట్సాప్‌లోనే టికెట్లు బుకింగ్ చేసుకునే సదుపాయాన్ని ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎల్అండ్‌టీ ఎండీ కేవీబీ రెడ్డి, స్విదా మొబిలిటీ సీఈఓ సిద్ధార్థ్ రవి, కో ఫౌండర్ జిగ్నేష్ పి.బెల్లానీ, అధికారులు పాల్గొన్నారు.